


వినియోగంలోకి వచ్చేదెన్నడో?

శంకరపట్నం: మండలంలోని గుడాటపల్లి గ్రామంలో పదేళ్లుగా అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు పూర్తి కావడంలేదు. గతంలో మొలంగూర్ ఎంపీటీసీ వావివాల రాజు పిల్లర్లు వేసి వదిలేశారు. ఇటీవల గోడలు నిర్మించినప్పటికీ సిమెంట్ ఫ్లోరింగ్, రంగులు వేయాల్సి ఉంది. మొలంగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుడాటిపల్లి అనుబంధ గ్రామం ఇటీవల నూతన జీపీగా ఏర్పాటైంది. నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన గుడాటిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. ప్రస్తుతం చిన్నారులు ఇరుకురేకుల షెడ్డు వంట గదిలో కూర్చుంటున్నారు. పనులు పూర్తి చేసి, రంగులు వేసి ప్రారంభిస్తే చిన్నారుల ఇబ్బందులు తీరనున్నాయి.



ఘనంగా విగ్రహప్రతిష్ఠాపన

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి–ఉల్లంపల్లి గ్రామాల మధ్య వెలసిన ఓదెల మల్లికార్జునస్వామి ఆలయం ఎదుట ఆదివారం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐదురోజులుగా నిర్వహిస్తున్న దేవత విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం వేదపండితులు, ఒగ్గు కళాకారుల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ధ్వజస్తంభ ప్రతిస్థాపన సందర్భంగా హోమం, మల్లికార్జునస్వామికి పెద్ద ఎత్తున పట్నాలు వేసి బోనాలతో నైవేద్యం సమర్పించారు. అలాగే ఆలయంలో మహాగణపతి, నవగ్రహాలు, ఆంజనేయస్వామి, హరిహర, దేవతామూర్తుల విగ్రహాలను అత్యంత వైభవంగా ప్ర తిష్ఠించారు. కార్యక్రమంలో బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, రాములపల్లి, మదత, బంటుపల్లి, మహ్మదాపూర్, గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కోల రవీందర్, ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్ యాదవ్, కైలాసం,శ్రీనివాస్, మల్లయ్య, సమ్మయ్య, రాజయ్య, ఓదయ్య, సుదగోని మహేశ్, శ్రీమూర్తి తిరుపతి పాల్గొన్నారు.



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ వద్ద మిషన్‌భగీరథ పైపులైన్ లీకేజీకి అధికారులు మరమ్మతులు చేయడం లేదు. లీకేజీతో రోగాలబారిన పడేప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా ఇలాంటి లీకేజీలను అరికట్టాలని లేదంటే జంతువులు దాహార్తి తీర్చుకునే క్రమంలో వ్యాధులు సోకే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, సెల్‌నం: 9177967201

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

క్లుప్తంగా

న్యాయం చేయాలని మంత్రికి వినతి



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూరాబాద్: మాల మాదిగలతో కలపకుండా బేడ బుడగ జంగాలను ఉపకులాలుగా చేర్చి 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశామని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు ఆదివారం తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి క్లాం ముత్తు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు ప్రదానం



అవార్డులు ప్రదానం చేస్తున్న నాయకులు

గన్నేరువరం: వికలాంగుల సంఘం గన్నేరువరం మండల అధ్యక్షుడు కొలుపుల మహేందర్, మానకొండూర్ నియోజకవర్గం వికలాంగుల విభాగం ఇన్‌చార్జి చాడ సతీష్‌రెడ్డి పట్టభద్రుల వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సెల్ఫ్ ఎంప్లాయీమెంట్ అవార్డులను ఆదివారం కరీంనగర్‌లోని కళాభారతిలో ప్రదానం చేశారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంఘం చైర్మన్ వీరయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ కోటి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాకళ ప్రదర్శన నిర్మాణ కమిటీ మండల ప్రధాన కార్యదర్శి వాసాల సారయ్య మాదిగ ఆధ్వర్యంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల వాల్ పోస్టర్ ఆదివారం ఆవిష్కరించారు.

హుజూరాబాద్: ఎస్సీ వర్గీకరణ అమలుకు 7న హైదరాబాద్‌లో జరిగే చారిత్రాత్మక లక్ష డప్పులు వేల గొంతుల మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కరపత్రాలను పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలో లక్ష డప్పులు వేల గొంతుకల పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం ఆవిష్కరించారు.

ఇల్లందకుంట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్‌లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాకళా ప్రదర్శన పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి ఆదిత్య మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.



కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాకారులకు సన్మానం

కళాకారులకు ఘన సన్మానం

హుజూరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కళలు విరాజిల్లుతున్నాయని ప్రతి ఒక్కరూ కళలు, కళాకారులను గుర్తించినప్పుడే కళాకారులకు కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయని వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కృపాదానం అన్నారు. గణతంత్ర దినోత్సవాల్లో మెట్టపల్లి కళాకారుల భవానీ బృందం పరేడ్ గ్రౌండ్‌లో ఇచ్చిన ప్రదర్శన ప్రపంచ గిన్నీస్ బుక్‌లో ఎక్కిన సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఫోకార్ట్స్ అకాడమీ, కళారవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పెన్షన్ భవన్‌లో కళాకారులను ఘనంగా సత్కరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం భోపాల్‌లో నిర్వహించిన లోక్ కళా రంగ్ కార్యక్రమంలో సైదాపూర్ మండలానికి చెందిన అందసి నారాయణ నేతృత్వంలో ఎలబోతారం గ్రామ డప్పు కళాబృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాకారులను అభినందించినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని, కళలు ఎంటర్టైన్మెంట్ కోసమే సామాజిక రుగ్మతల నిర్మూలనకు కూడా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కళా రవళి అసోసియేషన్ అధ్యక్షుడు వి.గోపాల్‌రావు స్వాగతం పలికారు. కార్యదర్శి రాజు, సీనియర్ కళాకారులు రమేశ్, పంజాల రామనారాయణ, బండకిషన్, దాసారపు కుమార్ కార్యవర్గ సభ్యులు ఇంద్రకరణ్,బండి రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యావైజ్ఞానిక పర్యటన

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, విద్యార్థులు పీఎం శ్రీలో భాగంగా ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఘనపురం కోటగుళ్లు, రామప్పదేవాలయం, వరంగల్‌లోని జంతు ప్రదర్శనశాల, ఖిల్లా వరంగల్, వెయ్యిస్తంభాల గుడిని సందర్శించారు. హెచ్‌ఎం ప్రధానోపాధ్యాయులు కె.జయప్రకాశ్ మాట్లాడుతూ... పర్యటన విద్యార్థులకు ఎంతోఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో టీచర్లు వేణు, శంకర్, సమ్మిరెడ్డి, అన్నపూర్ణ, సురేశ్, కౌసల్య, రాధికరాణి, మనోహర్‌రెడ్డి సుధాకర్, రామకృష్ణ, పరమేశ్వర్, విశ్వతేజ పాల్గొన్నారు.

నియామకం

హుజూరాబాద్: ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ హుజూరాబాద్ మండల అధ్యక్షుడిగా నాలుగుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన మాచర్ల రాజుగౌడ్ సేవలను గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఈసందర్భంగా మాట్లాడుతూ.. అవకాశం రావడానికి సహకరించిన మండలంలోని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మరింత బాధ్యత పెరిగిందని, ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేస్తానని, మండలంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ కుటుంబ సభ్యులందరికీ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె. హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్, కోశాధికారి మాధవరెడ్డి, కేదార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీ–సాట్ స్కాలర్‌షిప్ పరీక్ష

కరీంనగర్‌రూరల్: బొమ్మకల్ బైపాస్‌లోని బిర్లా ఓపెన్‌మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం బీ–సాట్ 2025 స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహించారు. సుమారు 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ స్కాలర్‌షిప్ పరీక్ష విద్యార్థుల ప్రతిభను గుర్తించి విద్యా సహాయం ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



మాట్లాడుతున్న ప్రణవ్

జమ్మికుంట: బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. ఆదివారం పత్తి మార్కెట్ యార్డులో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహించిన అనాథ పిల్లల పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంస్థ 8 రాష్ట్రాలలో 7,000 మంది సభ్యులతో సమాజంలో సేవలందించడం గర్వకారణమని, తమవంతుగా బాలవికాస బాలలకు సహాయ సహకారం అందిస్తానన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌సతీశ్‌రెడ్డి, డైరెక్టర్లు సదానందం, దీక్షిత్‌గౌడ్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీపతిరెడ్డి, ఎండీ రషీద్, నాయకులు సారంగపాణి, రేణుకశివకుమార్‌గౌడ్, శ్రీకాంత్, బాల వికాస సెంటర్ మేనేజర్ సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, అమూల్య, సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యసేవలు అభినందనీయం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఆదివారం హోమియో ఆస్పత్రిని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. తాడికల్ గ్రామానికి చెందిన ఎండీ. ఉస్తాద్‌అహ్మద్ బీహెచ్‌ఎంఎస్ పూర్తి చేసి కేశవపట్నంలో స్టార్ హోమియోకేర్ క్లినిక్ ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతంలో వైద్యసేవలు చేసేందుకు ముందుకు వచ్చినందుకు ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లు తనుకు ప్రభాకర్, గాజుల వెంకటేశ్వర్లు, నాయకులు బస్వయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం



రాజేశ్వర్‌రావును సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

జమ్మికుంట: పట్టణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావును రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల పదవీ బాధ్యతలు విజయవంతంగా పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు శ్రీధర్‌రావు, మోహన్‌రావు, విఠల్‌రావు, సుధాకర్, రామనాథం, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

గన్నేరువరం: ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్‌రెడ్డికి మద్దతుగా టీటీఎల్‌ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగంపల్లి రమేష్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టభద్రులను కలిశారు. కార్యక్రమంలో అడ్వకేట్ తిరుపతి, న్యాత రమేష్, రేపాక బాబు, బూర శ్రీనివాస్, శంకర్, సంతోష్, సంపత్, ప్రైవేట్ లెక్చరర్లు పాల్గొన్నారు.

నేడు వసంత పంచమి వేడుకలు

హుజూరాబాద్: పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపంలోని సరస్వతి దేవి ఆలయంలోసోమవారం వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని వేడుకలు నిర్వహించనున్నామని ఆలయ పూజారి తిరునగరి తిరుమలేశ్ తెలిపారు. ఈసందర్భంగా సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి



మాట్లాడుతున్న కొప్పుల శంకర్, నాయకులు

జమ్మికుంట: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీసం వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల నాలుగో సభ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని ఆరోపించారు. రానున్న రోజుల్లో మండల స్థాయి సంఘాలను బలోపేతం చేసుకొని ఆందోళన, పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాము, హమాలీ సంఘం మండల అధ్యక్షుడు జక్కుల రమేశ్, పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్, నాయకులు రాచర్ల మల్లేశం, సారయ్య, రవీంద్రర్‌వాఉ, కొమురయ్య, అశోక్, కార్మికులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారంలో సంఘం అధ్యక్షుడు, సభ్యులు

టీపీటీఎల్‌ఏ అభ్యున్నతికి కృషి

జమ్మికుంట: హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని టీపీటీఎల్‌ఏ(తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్) అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్ష, సంఘం సభ్యులను ఎన్నికల కమిటీ చైర్మన్ పుల్లూరి సంపత్‌రావు ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులకు హెల్త్‌కార్డులు, ఇన్సూరెన్సులు , పీఎఫ్ చెల్లించేలా కృషి చేస్తానన్నారు. సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు ముసిపట్ల తిరుపతిరెడ్డి, టీపీటీఎల్‌ఏ మాజీ అధ్యక్షుడు రామ్ రెడ్డి, వివిధ ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు, ఎన్నికల కమిటీ సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



సాధించిన పతకాలతో విద్యార్థులు

జమ్మికుంట: హైదరాబాద్‌లోని కొట్ల విజయ భాస్కర్ ఇండోర్ స్టేడియంలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పట్టణంలోని మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. తన్జీల ఆరెంజ్ బెల్ట్ కటా విభాగంలో బంగారు పతకం, సహన ఫరాజ్ రెడ్, ఎల్లో కటా విభాగంలో వెండి, సలోని రెడ్, ఎల్లో బెల్ట్ కటావిభాగంలో రజత పతకాలు సాధించారు. సీనియర్ కరాటే మాస్టర్ కేశవ్, జపాన్ షొటోకాన్ కరాటే సీనియర్ మాస్టర్ రాపోలు సుదర్శన్ శిక్షణ అందించిన కరాటే మాస్టర్ మహ్మద్, విద్యార్థులను అభినందించారు.



పోటీలను ప్రారంభిస్తున్న వొడితెల ప్రణవ్

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

జమ్మికుంట: క్రీడలతో శారీరక, మానసికోల్లాసం లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్‌ఆర్ క్రికెట్ టోర్నమెంట్ (సీఎం) ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యువత సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఆర్‌కప్ నిర్వాహకులు రాజు, సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, గూడెపు సారంగపాణి, పూదరి రేణుక, శివకుమార్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ సతీశ్‌రెడ్డి, దొడ్డె సదానందం, అనిల్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కరీంనగర్: మైనార్టీ పట్టభద్రుల సమస్యలు తెలుసుకొని వాటి అమలుకు తనవంతు కృషి చేస్తానని మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని కాశ్మీర్‌గడ్డ మెట్రో ఫంక్షన్ హాల్ వద్ద హ్యూమన్ ఫస్ట్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాజీ మేయర్‌గా, రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నేతలకు మండలిలో అవకాశం ఇస్తే ప్రశ్నించే గొంతుకనై గళమెత్తి పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతానని భరోసా ఇచ్చారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే కరీంనగర్ జిల్లాలో ఉర్దూ మీడియం డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పంచాయతీ ఓటర్ల సవరణ

- జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం
- గ్రామాల విలీనంతో తగ్గిన ఓటర్ల సంఖ్య
- 6న తుది జాబితా విడుదల

కరీంనగర్‌రూరల్: గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా సవరణ చేపట్టేందుకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. సోమవారం నుంచి సాధారణ ఓటరు జాబితాతో పోలుస్తూ పంచాయతీ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేసేందుకు అవకాశం కల్పించింది. గతేడాది సెప్టెంబరు 28న పంచాయతీ ఓట ర్ల తుది జాబితాను విడుదల చేసింది. దీని ప్రకారం కరీంనగర్ మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో మొత్తం 170 వార్డులుండగా 40,494 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 19,783, మహిళలు 20,710, ఇతరులు 1 ఉన్నారు. అయితే ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్‌లో బొమ్మకల్, దుర్శేడ్, గోపాల్‌పూర్ గ్రామాలను విలీనం చేయడంతో ఓటర్ల సంఖ్య సగానికి తగ్గిపోయింది. ప్రస్తుతం 14 గ్రామ పంచాయతీలు మాత్రమే ఉన్నాయి.

6న తుది జాబితా ప్రకటన

జనవరి 6న ఎన్నికల సంఘం విడుదల చేసిన సాధారణ ఓటర్ల తుది జాబితాను గ్రామ పంచాయతీలకు పంపించారు. దీని ప్రకారం 14 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 132 వార్డులుండగా 21,945 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 10,835, మహిళలు 11,109, ఇతరులు 1 ఉన్నారు. గతేడాది సెప్టెంబరు నుంచి జనవరి 6 వరకు కొత్తగా 77 ఓట్లు నమోదు చేసుకున్నారు. ఆయా గ్రామాల్లోని వార్డుల వారీగా ఓటర్ల జాబితాలో ఈ పేర్లను చేర్చుతారు. ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సోమవారం నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. 4న మండలస్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలుంటే స్వీకరిస్తారు. అనంతరం 6న పంచాయతీ ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తారు.



బహుదూర్‌ఖాన్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయం

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602934, 9951602933, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నం.: 1800 425 9899